కార్యవర్గం

రాయికల్, ఆగస్టు 1: రామాజీపేట గ్రామంలో గురువారం మున్నూరుకాపు సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజు, ఉపాధ్యక్షుడిగా పల్లెర్ల నరేశ్, కోశాధికారిగా సుధాకర్ రెడ్డి ఎన్నికయ్యారు.

జగిత్యాల రూరల్, ఆగస్టు 1: కల్లెడ గ్రామంలో గురువారం రేణుక యూత్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పురుమండ్ల శివ, ఉపాధ్యక్షుడిగా తాళ్ల మధు, క్యాషియర్‌గా తాళ్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా మూల రమేశ్, సభ్యులుగా పెరుమండ్ల రాకేశ్, ఆకుల సాయి, తాళ్ల అజయ్, వెంకటేశ్, నాగరాజు ఎన్నికయ్యారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 1: బీసీ కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరె రమేశ్ పేర్కొన్నారు. వేములకుర్తి గ్రామంలో గురువారం బీసీ సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు మాలెపు శ్రీనివాస్, గుమ్మల నరేశ్, ఎడపల్లి గంగారెడ్డి, లోక శ్రీనివాస్, లింగం, కత్రోజు సాయికృష్ణ పాల్గొన్నారు.

పాలాభిషేకం

కొడిమ్యాల, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కొడిమ్యాలలో బీజేపీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు నర్సింహారెడ్డి, అరుణ్‌కుమార్, రాకేశ్, శంకర్, బాబు, మల్లేశం, వెంకటేశ్, రాంచంద్రం పాల్గొన్నారు.

ఏఎస్ఐ సస్పెన్షన్

ధర్మపురి, ఆగస్టు 1: బుగ్గారం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఏఎస్ఐ స్టేషన్‌లో ఎస్ఐతో పాటు తోటి సిబ్బందితో దురుసుగా ప్రవర్తించినందున క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జగిత్యాల రూరల్: జిల్లా కేంద్రంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

ధర్మపురి: పట్టణంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

కొడిమ్యాల: సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులు

భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

- బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై జిల్లా వ్యాప్తంగా హోరెత్తిన నిరసనలు
- బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

ధర్మపురి/కోరుట్ల/మారుతీనగర్/కొడిమ్యాల/పెగడపల్లి/ గొల్లపల్లి/జగిత్యాల రూరల్/ వెల్గటూర్/ కథలాపూర్, ఆగస్టు 1: అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా గురువారం పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పలు చోట్ల సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా ఎమ్మెల్యేలను అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి భేషరతుగా వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేశ్, రాయికల్ మాజీ ఎంపీపీ సంధ్యారాణి, సురేందర్ నాయక్, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు స్పందన, పట్టణాధ్యక్షుడు అనిల్, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్లు శీలం ప్రియాంక-ప్రవీణ్, ఉదయశ్రీ, నాయకుడు వొల్లెం మల్లేశం, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, సమిండ్ల వాణి-శ్రీనివాస్, ఆవారి శివకేశరిబాబు, శ్రీధర్ రెడ్డి, మహేందర్, మహేశ్, సత్యనారాయణ, బర్కం మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద రహదారిపై బీఆర్ఎస్ నాయకులు చీటి వెంకట్రావు, సింగిరెడ్డి నర్సారెడ్డి, ఫహీమ్, బట్టు సునీల్,

కోరుట్ల: పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అన్వర్, వనతడుపుల అంజయ్య, పేర్ల సత్యం, పొట్ట సురేందర్, రాజ్‌కుమార్, చిత్తరి ఆనంద్, భూమయ్య, కుమారస్వామి, గంగాధర్ నిరసన తెలిపారు. మెట్‌పల్లి పాతబస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్‌వై నాయకులు తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాలలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, పట్టణాధ్యక్షుడు కొత్తూరి స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, మాజీ సర్పంచులు ఏగుర్ల తిరుపతి, మల్యాల మహిపాల్, నాయకులు రాచకొండ చంద్రమోహన్, బైరి వెంకటి, కాయిత రాజు సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్మపురి పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు మొగిలి శేఖర్, ఆకుల రాజేశ్, మాజీ ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, కౌన్సిలర్ సయ్యద్ యూనుస్, బండారి అశోక్, నాయకులు పెరుమాండ్ల ఎల్లాగౌడ్, అనంతుల లక్ష్మణ్, మహేశ్, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లోక మల్లారెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, మాదారపు కరుణాకర్‌రావు, నారెడ్డి రాజిరెడ్డి, బొమ్మెన స్వామి, ఇనుకొండ మోహన్‌రెడ్డి, గుర్రం తిరుపతిరెడ్డి, గుర్రాల లింగారెడ్డి, నాగుల రాజశేఖర్‌గౌడ్, పలుమారు విజయ్‌యాదవ్, మడిగెల తిరుపతి, లక్ష్మీనారాయణ, నేరెళ్ల గంగాధర్, రాచకొండ ఆనందం, సాయిని రవీందర్, గాలిపెల్లి సత్తయ్య, జేరిపోతుల శ్రీనివాస్, అందె వెంకటేశం, గురిజల శ్రీనివాస్, శాంతపురావు, నలువాల లక్ష్మణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. గొల్లపల్లి ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో చెందోలి ప్యాక్స్ చైర్మన్ వెంకటమాధవ రావు, మాజీ జడ్పీటీసీ జలంధర్, మాజీ ఎంపీపీ శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ సత్యం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హన్మాండ్లు, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, గంగాధర్, రవీందర్, తిరుపతి, అశోక్, జలపతి, నగేశ్, సత్తన్న, వెంకటేశ్, వీరస్వామి, వెంకటి తదితరులు పాల్గొన్నారు. వెల్గటూర్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఎండపల్లిలో కరీంనగర్-రాయపట్నం రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాంచందర్‌గౌడ్, జగన్, మాజీ ఎంపీటీసీలు మల్లేశం, సత్యం, నాయకులు తిరుపతి, రాజమ్మ, కుమార్, సురేశ్, తిరుపతి, రాజేందర్, ఎండీ రియాజ్, రాజయ్య, రాజిరెడ్డి, తిరుపతి, రమణయ్య, రాజయ్య, శేఖర్, కృష్ణ, రాజ్‌కుమార్, రవి, అంజి, జానీ, వెంకటేశ్, రాము, నర్సయ్య, అశోక్, భానేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయగా, పోలీసులు వచ్చి అడ్డుకున్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ ఎంపీపీ జవ్వాజి రేవతి, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు నాగేశ్వర్‌రావు, రవి, లింబాద్రి, కిరణ్‌రావు, శంకర్, ఎండీ రఫీ, వేణు, మహేందర్‌రెడ్డి, గంగాధర్, శంకర్, సంజీవ్, మహేందర్, రాజేశ్, తీరు జానీ, చౌదరి, అంజయ్య, శ్రీధర్, రాజ్‌కుమార్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: మండల కేంద్రంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

మెట్‌పల్లి రూరల్: పాతబస్టాండ్ వద్ద..

వెల్గటూర్: మండల కేంద్రంలో..

హాస్టళ్లను తనిఖీ చేసిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్

జగిత్యాల టౌన్, ఆగస్టు 1: రాయికల్ మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ, ఎస్సీ బాయ్స్, కస్తూర్బా, మల్లాపూర్ మండలంలోని ఎంజేబీపీటీ బీసీ, ఎస్సీ హాస్టళ్లతో పాటు బీర్‌పూర్, సారంగాపూర్‌లోని హాస్టళ్లలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష తనిఖీలు చేపట్టారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. వార్డెన్లకు పలు సూచనలు చేశారు.

ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష

జగిత్యాల టౌన్, ఆగస్టు 1: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో గురువారం కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తరగతి గదుల్లో ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. సమావేశంలో డీఈవో జగన్మోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నిమ్స్ నుంచి గురుకుల విద్యార్థి డిశ్చార్జి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 1: పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటుతో అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్‌కొండాపూర్‌కు చెందిన ఆడెపు గణేశ్ డిశ్చార్జి అయ్యారు. గణేశ్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడంతో బుధవారం రాత్రి వైద్యులు డిశ్చార్జి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 1: సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏపూరి శ్రీనివాస్‌గౌడ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు చెట్ల చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు గురువారం పెద్దాపూర్‌లోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్‌తో కలిసి నియామకపత్రం అందించారు.

జిల్లా ఉద్యానవన అధికారిగా కేఆర్ లత

జగిత్యాల టౌన్, ఆగస్టు 1: హైదరాబాద్ ఉద్యానవన శాఖ ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్‌గా పని చేస్తున్న కేఆర్ లతను జగిత్యాల జిల్లా ఉద్యానవన శాఖ అధికారిగా బదిలీ చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్‌సింగ్ మెదక్‌కు బదిలీ అయ్యారు. జగిత్యాల డివిజన్ అధికారులు స్పందన ఖానాపూర్‌కు, రాజయ్య నిజామాబాద్‌కు బదిలీ కాగా, వారి స్థానాల్లో స్వాతి, దేవప్రసాద్ బదిలీపై రానున్నారు.

కథలాపూర్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌వో పర్యటన

కథలాపూర్, ఆగస్టు 1: మండల కేంద్రంలోని పలు వీధుల్లో గురువారం డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ పర్యటించారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ రాగా, బాధితుడి ఇంటితో పాటు చుట్టూ పక్కల వారి ఇండ్లను పరిశీలించారు. ఎంపీడీవో శంకర్, వైద్యాధికారి సింధూజ, సూపర్‌వైజర్లు శ్రీధర్, నాగభూషణం, కార్యదర్శి సాయినాథ్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

వెల్గటూర్, ఆగస్టు 1: పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ నార్త్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ కోరారు. డాక్ కమ్యూనికేషన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం ఆయన ఎండపల్లి మండలం కొత్తపేటలో పోస్టల్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో ఎక్కువ పోస్టల్ బీమా చేయించిన కొత్తపేట బ్రాంచ్ పోస్టు మాస్టర్ బాలయ్యను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగయ్య, కార్యదర్శి గోమతి, ఎండపల్లి ఎస్పీఎం సతీశ్, మల్లేశం, శేఖర్, సుధాకర్, నరేందర్‌రెడ్డి, అప్పర్, వెంకటేశ్, రజిత, శివాణి, ఆనందరావు, నరసింహాస్వామి, మహబుబ్ ఖాన్, అఖిల్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భాషా సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

రాయికల్, ఆగస్టు 1: విద్యార్థుల్లో భాషా సామర్థ్యాల పెంపునకు భాషా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా రీసోర్స్ పర్సన్ హరిప్రసాద్, మండల నోడల్ అధికారి రాఘవులు సూచించారు. రాయికల్ జడ్పీహెచ్ఎస్(బాలుర)లో మేడిపల్లి, బీమారం, రాయికల్ మండలాల తెలుగు పండిట్‌లకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తెలుగు భాషా పండితులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

జగిత్యాల టౌన్, ఆగస్టు 1: రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం పీఆర్సీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని నాయీబ్రాహ్మణ సంఘ భవనంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలు ఉన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కళాకారులు ఎములవాడ మహిపాల్, ఎస్‌వీ మల్లిక్ తేజ, రాజేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మెట్‌పల్లి/ జగిత్యాల రూరల్/కోరుట్ల/మెట్‌పల్లి రూరల్/సారంగాపూర్/, ఆగస్టు 1: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కాగా, జగిత్యాల పట్టణంలోని 8వ వార్డులో గల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి హాజరై తల్లిపాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ మధుకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవితారాణి, అంగన్‌వాడీ టీచర్లు జ్యోస్న, సౌజన్య, జమున, గాయత్రి, సంధ్యారాణి, సుజాత, పద్మ, భగవద్గీత, అరుణకుమారి, పద్మ, పవిత్ర పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని ఇంద్రనగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని రహమత్‌పుర అంగన్‌వాడీ కేంద్రం-2, అయిలాపూర్ కేంద్రం-4లో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, ప్రేమలత, లక్ష్మి, పుష్పలత, రాజమణి, మంజుల, రాజమణి, మమత, శైలజ, విమల, సుమతి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమదీబేగం, అంగన్‌వాడీ టీచర్లు గంగలక్ష్మి, అర్చన, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం రేచపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి నరేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లత, శైలజ, అంగన్‌వాడీ టీచర్లు జమున, డేజిపాల, స్వప్న, సుజాత, స్వరూప, జమున, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘాల నాయకుల సంబురాలు

కొడిమ్యాల/కథలాపూర్/ధర్మపురి/పెగడపల్లి, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా వ్యాప్తంగా గురువారం ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. కొడిమ్యాల బస్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు సురుగు శ్రీనివాస్, ఎలగుర్తి రవీందర్, మహేశ్, మాంకాళి గంగరాజం, పర్లపల్లి ఆనందం తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మీరాజం, రాజు, పాల్, నీలకంఠం, రాజు, శేఖర్, ప్రభాకర్, రాజేశ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు శ్రీనివాస్, పారుపల్లి రాజమల్లయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, నాయకులు నరేశ్, లక్ష్మణ్, ప్రభాకర్, శంకర్, లింగన్న, పోచయ్య, రవి, రత్నాకర్, గంగాధర్, పురుషోత్తం, రవి తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లిలో నిర్వహించిన సంబురాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

కథలాపూర్, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఎస్సీ వర్గీకరణపై నాలుగు సార్లు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడంతో పాటు ప్రధాని మోడీని కలిసి లేఖ అందించారని గుర్తు చేశారు.

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

జగిత్యాల టౌన్, ఆగస్టు 1: తెలంగాణలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని స్థాపించాలని కోరుతూ ఢిల్లీలో కేంద్ర జౌళి, టెక్స్‌టైల్ శాఖల మంత్రి గిరిరాజ్‌సింగ్‌ను నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్, బోగ శ్రావణి మాట్లాడుతూ, తెలంగాణలో చేనేత పరిశ్రమల్లో నెలకొన్న సమస్యలను మంత్రికి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఉపాధ్యాయులకు సత్కారం

మేడిపల్లి, ఆగస్టు 1: మేడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. మేడిపల్లి, భీమారం, రాయికల్ మండలాల్లోని పాఠశాలల్లో పని చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు కిరణ్, వేణుగోపాల్, రజినీకాంత్, చిరంజీవరావు ఉద్యోగోన్నతి పొందగా, ఈఎల్‌టీఏ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం హమీద్, ఈఎల్‌టీఏ సభ్యులు ఆర్‌పీ మురళీకృష్ణ, మల్హార్‌రావు, రాజయ్య, సురేందర్, రవీందర్, లక్ష్మణ్, తిరుపతి, శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కథలాపూర్‌లో ఒకరికి డెంగ్యూ పాజిటివ్

కథలాపూర్, ఆగస్టు 1: మండల కేంద్రంలో ఒకరికి డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు వైద్యాధికారి సింధూజ గురువారం తెలిపారు. బాధితుడు రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ పీహెచ్‌సీకి రాగా, వైద్య సిబ్బంది రక్తపరీక్ష చేయగా డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు పేర్కొన్నారు.

స్థల పరిశీలన

ధర్మపురి, ఆగస్టు 1: గంగాపూర్ గ్రామంలో కస్తూర్బా భవన నిర్మాణానికి జిల్లా సెక్టోరల్ అధికారి అనుపమ గురువారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలికలకు అనువుగా ఉండే స్థలాన్ని ఎంపిక చేసి భవనాన్ని నిర్మిస్తామన్నారు.

ఏవోకు వినతి

గొల్లపల్లి, ఆగస్టు 1: గల్ఫ్ వెళ్లిన కార్మికులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వాలని గురువారం గొల్లపల్లి ఏవో కరుణకు తిర్మలాపూర్ (పీడీ) మాజీ ఎంపీటీసీ గోవిందుల లావణ్య-జలపతి వినతి పత్రం అందజేశారు. వారి వెంట నాయకులు గుడ్ల విజయభాస్కర్, చిత్తారి లచ్చన్న, తొట్ల లక్ష్మీరాజం ఉన్నారు.

గోరింటాకు వేడుకలు

రాయికల్, ఆగస్టు 1: రాయికల్‌లో మెప్మా ఆధ్వర్యంలో గురువారం గోరింటాకు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మేనేజర్ వెంకటి, మెప్మా టీఎంసీ శరణ్య, మెప్మా సిబ్బంది ప్రత్యూష, అశ్విని, సుష్మ, తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇంటి గోడ

మెట్‌పల్లి, ఆగస్టు 1: పట్టణంలోని 26వ వార్డులో ఓ పాత ఇంటి గోడ వర్షానికి తడిసి బుధవారం రాత్రి కూలింది. ఇటుకలు, మట్టిపెళ్లలు వీధిలోని అంతర్గత రహదారిపై పడ్డాయి. ఆ ఇంట్లో ఎవరు నివసించకపోవడం, గోడ కూలిన సమయంలో రహదారిపై ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాలతో పారిశుధ్య కార్మికులు ఇటుకలు, మట్టిపెళ్లలను తొలగించారు.

మెట్‌పల్లి తహసీల్దార్ బదిలీ

మెట్‌పల్లి, ఆగస్టు 1: మెట్‌పల్లి తహసీల్దార్ శేఖర్‌ను నిజామాబాద్ జిల్లాకు బదిలీ చేస్తూ సీసీఎల్ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఇక్కడ ఇబ్రహీంపట్నం తహసీల్దార్ ప్రసాద్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చారు.

భూషణరావుపేటలో చోరీ

కథలాపూర్, ఆగస్టు 1: భూషణరావుపేటలోని ఓ ఇంట్లో చోరీ జరిగినట్లు గ్రామస్తులు గురువారం తెలిపారు. గ్రామానికి చెందిన ఎండీ అప్పర్ బుధవారం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో భద్రపరిచిన రూ. 50 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ నవీన్‌కుమార్ పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

జిల్లా అధ్యక్షుడికి సత్కారం

కథలాపూర్, ఆగస్టు 1: అంబారిపేట గ్రామంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణను గురువారం గ్రామ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, రవి, సత్యనారాయణ, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాళ్లు బాధ్యతల స్వీకరణ

కోరుట్ల/కొడిమ్యాల/కథలాపూర్/సారంగాపూర్, ఆగస్టు 1: కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా గౌసూర్ రహ్మాన్, కొడిమ్యాల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వెంకటేశ్వర్లు, కథలాపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బొప్పరాతి నారాయణ, సారంగాపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వై రమేశ్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాళ్లకు ఆయా కళాశాలల అధ్యాపకులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కాగా, కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారిగా కొనసాగుతారని ఉన్నతాధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అధ్యాపకులు, సిబ్బంది, తద